క్లుప్తంగా

గౌడ హాస్టల్ జీవితకాలపు సభ్యుడిగా హన్మగౌడ్



ఖలీల్‌వాడి: నిజామాబాద్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు హన్మగౌడ్‌కు హైదరాబాద్‌లోని రాష్ట్ర గౌడ హాస్టల్‌లో జీవితకాలపు సభ్యులుగా ఆదివారం నియమితులయ్యారు. నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ వీజీ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రామ్ మోహన్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

ఆధ్యాత్మిక మహాసభ



నిజామాబాద్ సిటీ: హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్లో అంతర్జాతీయ ఆధ్యాత్మిక న్యూరో సైకియాట్రిక్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మహాసభలు జరిగాయి. ఈ సభకు అమెరికా, నెదర్లాండ్స్, యునైటెడ్ కింగ్‌డమ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. డాక్టర్ కిషన్ ఆధ్వర్యంలో ఈ మహాసభలు ఘనంగా నిర్వహించారు. మహాసభ కార్యక్రమానికి గౌరవ అతిథిగా నెదర్లాండ్స్‌కు చెందిన డాక్టర్ పీటర్ మేరగన్ విచ్చేశారు.బుద్ధిజం, హిందూయిజంతో పాటు వివిధ మతాల సాంస్కృతులపై కూలంకశంగా చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన న్యూరో సైకియాట్రిక్ డాక్టర్ విశాల్ ఆకుల బుద్ధిజం పై చర్చించారు. దీని ముఖ్య ఉద్దేశం భిన్న సంస్కృతిలో ఆధ్యాత్మిక ఆచరణ వంటి అంశాలపై చర్చించారు. డాక్టర్ విశాల్ ఆకులను డాక్టర్ పీటర్ మేరగాన్ ఘనంగా సన్మానించారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప గ్రామ శివారులో గల గండి మైసమ్మ దేవాలయం చౌరస్తాలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిధులతో హైమాస్ లైట్లను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఆలయం వద్ద లైట్లు ఏర్పాట్లు చేసినందుకు ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపసర్పంచి జగదీష్, నాయకులు గాంధారి శ్రీనివాస్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీలో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ససానే నాయకత్వంలో ఆదివారం భీమ్ ఆర్మీ జిల్లా క్యాంపు కార్యాలయంలో కాంబ్లే మధు, ఎండీ హైమద్‌హుస్సేన్, ఎండీ నవీద్, కాంబ్లే విజయ్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంబ్లే మధును జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

పద్యకోకిల అష్టావధానికి సన్మానం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన పద్య కోకిల అష్టావధాని బోచ్కర్ ఓమ్‌ప్రకాశ్‌ను దోమకొండ సంస్థానం వారసులు కామినేని అనిల్‌కుమార్ ఘనంగా సన్మానించారు. దోమకొండ సంస్థానానికి ఇటీవల యునెస్కో గుర్తింపు లభించింది. దీంతో దోమకొండ కోటలో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని డాక్టర్ ఓమ్‌ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కవి సమ్మేళనంలో ఆయన తన గాన మాధుర్యంతో ఆచార్యులు, కవి పండితులను ఎంతగానో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు కేవీ రమణాచారీ, ఆచార్య కసిరెడ్డి, ఆచార్య బేతవోలు, వరప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌లపై చిన్న చూపేల ?

- మరమ్మతులకు నోచుకోని వైనం
- నీటి వృథాతో ఇబ్బందులు పడుతున్న రైతులు



కేకే తండా వద్ద కోతకు గురైన చెక్ డ్యామ్



గౌరారం వద్ద శిథిలావస్థకు చేరుకున్న చెక్ డ్యామ్

ఇందల్వాయి: మండలంలోని పలు వాగులపై గతంలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు కొన్ని కోతకు గురికాగా, మరికొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏళ్ల తరబడి ఇవి మరమ్మతులకు నోచుకోక నీరు వృథాగా పోతుండటంతో వాగు పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలు తొందరగా అడుగంటి పంట పొలాలకు చివర్లో నీరందక నష్టపోతున్నారు. చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట కొత్తవి నిర్మించాలని రైతులు పలుమార్లు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించే వారు కరువయ్యారు. మూడేళ్ల క్రితం మండలంలో నూతన చెక్ డ్యాంల నిర్మాణాలకు ప్రభుత్వం సుమారు రూ.కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా ఇప్పటివరకు నిధులు, నిర్మాణాలు లేకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

వాగు పరీవాహక ప్రాంతాలివే..

మండలంలోని సిర్నాపల్లి జానకీబాయి చెరువు నుంచి ప్రారంభమయ్యే వాగు స్టేషన్‌తండా, నల్లవెల్లి, గౌరారం,ఎల్లారెడ్డిపల్లె,లోలం,మల్లాపూర్ మీదుగా, ఇందల్వాయి పెద్ద చెరువు నుంచి ప్రారంభమయ్యే వాగు గన్నారం, తిర్మన్‌పల్లి, వెంగల్‌పాడ్ గ్రామాల మీదుగా రామడుగు ప్రాజెక్ట్ వరకు ప్రవహిస్తాయి. ఈ గ్రామాల్లో ప్రతీ రెండు కిలోమీటర్లకు ఒక చెక్ డ్యామ్ నిర్మిస్తే నీటినిల్వ సామర్థ్యం పెరిగి భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు చేకూరుతుంది.

డిసెంబర్‌లోనే ఎండిపోయింది



వాగు వెంట ఉన్న చెక్ డ్యామ్‌లను బాగు చేయకపోవడం, కొత్తవాటిని నిర్మించకపోవడం వల్ల డిసెంబర్‌లోనే వాగులో నీరు లేకుండా పోయింది. దీంతో వాగు పరివాహక ప్రాంతాల్లో బోరుబావులు తొందరగా వట్టిపోవడం, పాలాలకు నీరందక ఎండిపోవడం జరుగుతోంది.

–దామ నర్సయ్య, రైతు, నల్లవెల్లి

స్త్రీ విద్యతోనే అభివృద్ధి సాధ్యం



ఉత్తమ ఉపాధ్యాయినులతో బీజేపీ నేతలు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ

సుభాష్‌నగర్: స్త్రీ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, వారిలో ఉన్న వివక్ష తొలగిపోవాలంటే చైతన్యం అవసరమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినులకు సావిత్రిబాయి పూలే పురస్కార అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. స్త్రీ అభివృద్ధి, సాధికారత సాధించాలంటే విద్య ప్రధానమని, మొట్టమొదటి ఉపాధ్యాయిరాలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని మహిళలు ముందుకు సాగాలన్నారు. తెయూ తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ వంగరి త్రివేణి మాట్లాడుతూ.. స్త్రీల పట్ల వివక్ష రూపుమాపాలంటే విద్యతోనే సాధ్యమౌతుందన్నారు. అనంతరం సీనియర్ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా 30 మంది ఉత్తమ ఉపాధ్యాయినులకు అవార్డులను ప్రదానం చేశారు. నాయకులు బద్దం లింగారెడ్డి, శీల శ్రీనివాస్, ఇప్పకాయల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు



మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి సుభద్ర

సిరికొండ: రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుభద్ర అన్నారు. తాళ్ల రామడుగులో పీవోడబ్ల్యూ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో సుభద్ర మాట్లాడారు.

అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి



తైక్వాండో క్రీడాకారులతో ప్రముఖులు

నిజామాబాద్‌నాగారం: జిల్లా తైక్వాండో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నగరంలోని వినాయక్ నగర్ బస్వాగార్డెన్‌లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తైక్వాండో క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో ఆడి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తైక్వాండో జిల్లా చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు క్రీడలు ఆడాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. తైక్వాండో క్రీడాభివృద్ధికి ఒలింపిక్ అసోసియేషన్ సహకరించాలని, తాను కూడా సహకరిస్తానని అన్నారు. తైక్వాండో క్రీడా అసోసియేషన్ అధ్యక్షుడు బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు చదువుకు ఏ ప్రాధాన్యత ఇస్తున్నారో తైక్వాండో క్రీడలకు కూడా అదే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



నిజామాబాద్ నాగారం: నగరంలోని గంగాస్థాన్ క్యూరియస్ తైక్వాండో అకాడమీలో విద్యావేత్త, ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి ఆధ్వర్యంలో తైక్వాండో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ పోటీలో సుమారు 80కి పైగా క్రీడాకారులు పాల్గొని, ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

జెడ్పీ చైర్మన్‌కు ఆహ్వానం



నిజామాబాద్‌నాగారం: అఖిలాంధ్ర సాధు సమ్మేళనం సందర్భంగా నందిపేట్ కేదారీశ్వర ఆశ్రమంలో జరిగే 57వ మహాసభలకు హాజరుకావాలని కోరుతూ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావును మంగిరాములు మహారాజు ఆదివారం ఇంటికి వెళ్లి స్వయంగా ఆహ్వానించారు.

పార్టీ బలోపేతంలో బూత్ కమిటీ సభ్యులే కీలకం



నియామక పత్రాలు అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి: క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే బూత్ కమిటీ సభ్యులే కీలకమని బీఆర్‌ఎస్ డిచ్‌పల్లి మండల కమిటీ అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం కమలాపూర్, మిట్టాపల్లి, మిట్టాపల్లితండా, రాంపూర్, కొత్తపేట్, నడిపల్లి, నడిపల్లితండా, గొల్లపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ గెలుపు కోసం బూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, జీనియస్ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పార్కు ఆదివారం తెరవరా?



న్యూ ఎన్‌జీవోస్ కాలనీలోని అమృత్ పార్క్

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఆహ్లాదాన్ని పంచే అమృత్ పార్క్‌ను రోజూ తెరవడం లేదు. 39వ డివిజన్ పరిధిలోని న్యూ ఎన్‌జీవోస్‌కాలనీలో ఉన్న ఈ పార్క్ ఆదివారం రోజున పూర్తిగా మూసి ఉంచుతున్నారు. దీంతో సెలవు రోజున పిల్లలు ఆడుకునేందుకు వీలు లేకుండా పోతుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు తెరిచి మళ్లీ 10 గంటలకు క్లోజ్ చేస్తున్నారు. మళ్లీ సాయంత్రం 5 గంటలకు తెరిచి 8 గంటలకు మూసేస్తున్నారు. కానీ, సెలవు రోజైన ఆదివారమే పార్కును మూసి ఉంచడం పట్ల కాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: కోటగిరి జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఎస్‌ఎస్‌ఆర్ కళాశాలలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. టీచర్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై అధికారులు నేటి వరకు చర్యలు తీసుకోకపోవడం సమంజసంగా లేదన్నారు.

మాస్టర్ ప్లాన్‌లోని లోపాలను సరిదిద్దాలి



మాట్లాడుతున్న కమిటీ కన్వీనర్ రామ్మోహన్‌రావు

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నుడా మాస్టర్ ప్లాన్‌లోని లోపాలను సరిదిద్దాలని, అభ్యంతరాలు వ్యక్తం చేసిన వారితో మున్సిపల్ అధికారులు చర్చించాలని మాస్టర్ ప్లాన్ బాధితుల కమిటీ కన్వీనర్ రామ్మోహన్రావు పేర్కొన్నారు. నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ బాధితుల కమిటీ ఆదివారం రేడియో స్టేషన్ ఎదురుగానున్న ఆశ్రమంలో సమావేశమయ్యారు. గాయత్రి నగర్, రేడియోస్టేషన్, నాగారం రోడ్డు వరకు ప్రతిపాదించిన 100 ఫీట్ల రోడ్డును రద్దుచేసి బాధితులకు న్యాయం చేయాలని కమిటీ డిమాండ్ చేసింది. సమావేశంలో నేతలు అశోక్, రాములు, రాజు, పుండరీ, సతీష్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మండల నాయకులు కోరారు. ఈమేరకు ఆదివారం పలు గ్రామాల సర్పంచులు, నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. నుడా డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, సర్పంచులు ముత్యంరెడ్డి, గోకుల్‌సింగ్, పరుశరాం, సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డిన్నారు.

హిందూ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్‌నాగారం: హిందూ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ధాత్రిక రమేష్ జన్మదిన వేడుకలు బీజేపీ, వంజరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బోనకర్ భూమయ్య, వినోద్, కార్పొరేటర్ మాస్టర్ శంకరన్న, సత్యం, రతన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

టగ్ ఆఫ్ వార్ జిల్లా నూతన కమిటీ

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం నగరంలో జరిగింది. 2023–26కు గాను జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా యాకూబ్ ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దు చేస్తూ కొత్త కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా రాజేశ్వర్, ఉపాధ్యక్షులు రాజాగౌడ్,గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంగాదాస్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, సంజీవరెడ్డి, కోశాధికారిగా మహేందర్, నిర్వహణ కార్యదర్శులుగా రాజేందర్, రాజాగౌడ్, రాజ్ కుమార్, తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా టీజీపేట సంఘం అధ్యక్షులు గోపి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాల రాజాగౌడ్, కోశాధికారి కస్తూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: మోర్తాడ్ ఎంపీపీ శివలింగు శ్రీనివాస్ తయారు చేయించిన 2023 క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండల ఎంపీటీసీల ఫోరం సభ్యులు మంత్రిని కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ సంఘం..

నిజామాబాద్‌నాగారం: జెడ్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ సంఘం డైరీ, క్యాలెండర్‌ను జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు ఆవిష్కరించారు. అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం..

నిజామాబాద్‌నాగారం: జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్యనగర్‌లో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు సురేందర్, తదితరులు పాల్గొన్నారు

మొటాటిరెడ్డి కల్యాణ మండపం..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని బోర్గాం(పి) మొటాటిరెడ్డి కల్యాణ మండపం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. మండపం అధ్యక్షుడు ఈగ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం దైవ సమాచారం, తిథి, వారాలతో క్యాలెండర్‌ను ప్రతి యేడాది ముద్రించి అందిస్తున్నామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి చామకూర శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చామకూర మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.



మొటాటిరెడ్డి కల్యాణ మండపం క్యాలెండర్.



గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ సంఘం..

పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని కాలనీల్లో తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను సర్పంచ్ యెన్నం రాజారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో కొత్తగా ఏర్పడ్డ కాలనీల్లో పైపులైన్ లేక నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా నిధులను మంజూరు చేశారని తెలిపారు. దీంతో కాలనీల్లో నీటి సమస్య పరిష్కారమైందని తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు రాజకిషన్, సంతోష్‌రెడ్డి, రామస్వామిగౌడ్, ముషీర్, గౌస్, గంగాధర్, రాములు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,900	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,522		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	25	40	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్–1–ధమాకా (తెలుగు)–10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్–2–అవతార–(తెలుగు)3డీ–12.30,10.20
18 పేజీలు–తెలుగు –4.10
ఒక్కడు –తెలుగు –7.00
స్క్రీన్–3– ఒక్కడు –9.50,1.00,4.10
అవతార–(తెలుగు)–3డీ–7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1–వెడ్(మరాఠీ)– 11.40, 6.50,10.00
– అవతార్(3డీ)తెలుగు–2.50
స్క్రీన్–2–అవతార్(3డీ)–(తెలుగు)–11.00
6.10,10.10 –వెడ్(మరాఠీ విత్ ఇంగ్లీష్)–3.00
స్క్రీన్–3–18పేజీలు–(తెలుగు)–10.40,1.40
7.40 – ధమాకా–(తెలుగు)–4.40,10.40
స్క్రీన్–4– ఒక్కడు–(తెలుగు)–12.20,6.40
10.20 –ప్రత్యర్థి –(తెలుగు) –4.00

దేవి – ధమాకా
నటరాజ్ – కింగ్‌డమ్ ఆఫ్ ది డైనోసోర్స్
లలితామహల్ – ఒక్కడు
శ్రీదేవి – ఎఫ్ఎం–2 డబుల్‌మస్తీ
విజయ్ – అవతార్2(3డీ)–(తెలుగు)